# గుట్టలో సుదర్శన నారసింహ హోమం



చండీ హోమంలో పాల్గొన్న ఆలయ ఈఓ గీత, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి

యాదగిరిగుట్ట, నవంబర్ 24 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి సుదర్శన నారసింహ హోమం పాంచరాత్రాగమశాస్త్రరీతిలో సాగింది. శుక్రవారం ఉదయం ఆలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ సుదర్శన నారసింహ హవనం జరిపారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి గజవాహన సేవ చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం జరిగింది. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల తిరువీధి, దర్బార్ సేవల్లో భక్తులు పాల్గొని తరించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు వైభవంగా జరిగాయి. కార్తీకమాసం సందర్భంగా కొండ కింద వ్రత మండపంలో సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీకమాసం దీపారాధన పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సాయంత్రం అద్దాల మండపంలో ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని అద్దాల మండపంలోని ఊయలలో శయనింపు చేయించారు. అనుబంధ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శత చండీ హోమంలోభాగంగా ఉదయం స్థాపిత దేవతా పూజలు, చండీ హవనం, చండీ పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.గీత, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి పాల్గొన్నారు. స్వామివారిని సుమారు 20 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.25,08,111 ఆదాయం సమకూరిందని ఈఓ గీత, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి తెలిపారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

# అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్‌లో చేరికలు

- ఆ పార్టీ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- కాంగ్రెస్, వివిధ సంఘాలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

వలిగొండ, నవంబర్ 24 : బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. వలిగొండ పీఏసీఎస్ మాజీ చైర్మన్ పబ్బు శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, ఆర్యవైశ్య సంఘం నాయకుడు బెలిదె శ్రీనివాస్‌గుప్తా, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి పంజాల రమేశ్‌గౌడ్ శుక్రవారం తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే వెల్వర్తికి చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి మద్దతుగానే బీఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. చేరిన వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, శ్రీరాముల నాగరాజు, మొగుళ్ల శ్రీనివాస్, ముద్దసాని కిరణ్‌రెడ్డి, పల్సం రమేశ్, గంగదారి రాములు, గూడూరు శేఖర్‌రెడ్డి, వెంకటరమణ, కల్కూరి రాములు, మొగిలిపాక రమేశ్, మోతె మల్లేశం పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో సబ్బండ వర్గాల సంక్షేమం

- ఆపార్టీ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి
- వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



చిట్యాల : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, నవంబర్ 24 : ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయ సెక్రటరీ మల్లబోయిన వెంకటేశ్వర్లు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసేలా కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు దోసపాటి విష్ణు, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, గుండె రవి, పుల్లెంల మహేశ్, యానాల లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని వేంబావి, చిన్నకాపర్తి, వనిపాకల గ్రామాలతోపాటు చిట్యాల మున్సిపాలిటీ నుంచి వివిధ పార్టీలకు చెందిన దాదాపు 100 కుటుంబాలకు పైగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వనిపాకలకు చెందిన వార్డు సభ్యులు బొడ్డుపల్లి అలివేలురమేశ్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరగా తిరిగి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకుడు కర్నాటి వెంకట్‌రెడ్డి, ఏళ్ల సత్యనారాయణరెడ్డి, మేడి ఉపేందర్ పాల్గొన్నారు. వేంబావికి చెందిన గునగంటి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. బీఆర్ఎస్ మండల కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, నక్క జానయ్య, భాస్కర్‌రావు, నక్క వెంకన్న, ఆదె నర్సింహ, బోగరి నర్సింహ పాల్గొన్నారు. చిన్నకాపర్తికి చెందిన వార్డు సభ్యుడు రూపని భిక్షం ఆధ్వర్యంలో 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారిలో రూపని లింగయ్య, వెంకటయ్య, యాదయ్య, కృష్ణయ్య, వెంకన్న ఉన్నారు. సింగిల్ విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, ఉప్పరబోయిన స్వామి, రామచంద్రం పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

# ఆలేరులో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, నవంబర్ 24 : బీఆర్ఎస్‌లోకి చేరికల జోష్ పెరిగింది. పోలింగ్ సమీపిస్తున్న సమయంలో పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతున్నది. శుక్రవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పార్వతి భిక్షపతి, బరిగె వెంకటయ్య, పాల సంఘం చైర్మన్ బరిగె సోమయ్య, మదిరాజ్ సంఘం అధ్యక్షుడు మహేందర్‌తో పాటు 50 మంది, మోటకొండూర్ మండలం మాటూరుకు చెందిన బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు నల్లమాస సాయిలుగౌడ్, మండల ఆదర్శ మహిళ సునీత, బీసీ విభాగం జిల్లా కార్యదర్శి శిరీష, యాదగిరిగుట్టకు చెందిన ఆటో యూనియన్ నాయకులు బోయ శ్రీను, చింతల శ్యాం, దుబ్బాసి కిష్టస్వామి, కూరాకుల వెంకటేశ్‌తో పాటు 30 మంది, బొమ్మలరామారం మండలం మల్యాలకు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజాపేట మండలం నర్సాపురానికి చెందిన 50 మంది, ఆలేరు మున్సిపాలిటీకి చెందిన 100 మంది వడ్డెర సంఘం నాయకులు, తుర్కపల్లి మండలం మాదాపూర్‌కు చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు, రాజాపేట మండలం పాముకుంటకు చెందిన 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది బీఆర్ఎస్ పార్టీయేనని, ముచ్చటగా మూడోసారి సీఎంగా కేసీఆర్, ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీత గెలుపు ఖాయమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్లు ఇమ్మడి రామిరెడ్డి, మల్లేశ్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడె మహేందర్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష

- బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల
- వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరిక



చౌటుప్పల్ రూరల్ : బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ, నవంబర్ 24 : సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సరంపేటకు చెందిన 50 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు వర్కాల వెంకటేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేతగాని తనంతో మునుగోడు ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశాడని పేర్కొన్నారు. కారు గుర్తుపై ఓటేసి మరోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే మునుగోడును మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు సంగెపు గిరినేత, నాయకులు నక్క రవి, ఎడ్ల మల్లేశ్, మోటం మల్లయ్య, నక్క రమేశ్, గంటెకంపు కృష్ణయ్య పాల్గొన్నారు.

మునుగోడు : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మద్దతుగానే పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గుండెబోయిన యాదయ్య, ఆడ పరశురాములు, దొంతరగోని రాజు, గుండబోయిన లింగయ్య, నందిపాటి శ్రీశైలం, బొందు నరిసింహతోపాటు 20మంది ఉన్నారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని జైకేసారం గ్రామంలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన యువకులు కొండ లింగస్వామి, తులకం రాజు, పర్సగోని లింగస్వామి, కంచర్ల జంగయ్య, ఆకిటి లింగస్వామి, బండి శివ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దొడ్డి లింగస్వామి, వార్డు సభ్యుడు నీల శేఖర్, దొడ్డి మల్లేశ్, కట్ట రంగనాథ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే దళితులు

- టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

బొడ్రాయిబజార్, నవంబర్ 24 : దళితులను ఆత్మ గౌరవంతో నిలబెట్టడమే లక్ష్యంగా పూలే, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి దళితులు మద్దతుగా ఉన్నట్లు టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ తెలిపారు. సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు దళితులను చిన్నచూపు చూశారని, దళితుల అభ్యున్నతికి ఏ పథకమూ తీసుకురాలేదని అన్నారు. దళితులను ఉన్నత స్థాయిలో చూడాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ దళిత బంధు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దళితులను ఓటు బ్యాంక్‌గా వాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తున్నదని, ఆ పార్టీని నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు కనుక జానయ్య, దుబ్బ రమేశ్, నియోజకవర్గ ఇన్‌చార్జి పాలడుగు పరశురాములు, పట్టణ అధ్యక్షుడు సాయి పాల్గొన్నారు.